

ఓం నమోభగవతే శ్రీరమణాయ

# రమణ భాస్కర



సంపుటి : 7 సంచిక : 21 పుష్యం : 58-60 20-07-2002

**RAMANA BHASKARA**
**TELUGU SPIRITUAL FORTNIGHT MAGAZINE**
PAGES : 24
VOL : 7 ISSUE : 21
EDITOR
**P.S. RAMA RAJU**
EDITING
**P.H.V. SATYAVATHI**
(HYMA)

**SUBSCRIPTION**
Yearly : **Rs. 150/-**
Each Copy : **Rs. 8/-**

**ADDRESS**
**RAMANA BHASKARA**
SRI RAMANAKSHETRAM
**JINNURU - 534 265**
W.G.Dt., A.P.

**PUBLISHER**
P.S. RAMARAJU
LAKSHMI MODERN RICE MILL
**ULLAMPARRU - PALAKOL**
☎ 08814 - 24589, 24689

**PRINTER**
SHRIRAM GRAPHICS
BANK STREET - **PALAKOL**
☎ 08814 - 22438, 24278

## పుణ్యఫలమే గురు వైభవాన్ని గుర్తింపజేస్తుంది

జనన మరణ చక్రబంధంనుండి ఈశ్వరుడు మనలను విముక్తి కలిగించాలి అని తలపెట్టినప్పుడు అతడే సద్గురువు రూపంగా మనకు తెలియబడతాడు. మన తెలివి తేటల వల్ల గురువు వద్దకు వెళ్ళటంలేదు. ఆయన ప్రేరణ వల్లనే మనం వెడతాము. గురు పరంపర తప్ప "ముక్తి" సాధ్యంకాదనేది ఆ పరమేశ్వరుని నియమం. ముల్లోకాల్లో కార్యక్రమాలను ఏర్పాటు చేసే "శక్తి" ఆ గురువు ఆధీనంలో ఉంటుంది. సీముతో రసికారే బాధామయమైన పుండును, డాక్టరు చెడును తొలగించి, శుభ్రం చేసి నయం చేసేకాలంలో రోగి ఏడుపు పెడబొబ్బలను డాక్టరు పట్టించుకోడు అతని రోగనివారణే, అతని దృష్టి పదంలో ఉంటుంది. అలాగే దుఃఖ సాగరంలో కొట్టుమిట్టాడే శిష్యులను "సుఖి"ని చెయ్యటానికై ప్రవచనాల ద్వారా హితవుగా చెబుతారు. దాన్ని గ్రహించి ఆచరించలేనప్పుడు ప్రత్యక్ష చర్యగా అతని కర్మల చిట్టాలోనివి కొన్నింటిని తీసి ఆయా రోగ నివారణలకు అనుభవింపజేస్తారు. దీనినే పెద్దలు "ప్రతీమానవచరిత్ర భగవంతుడు తన స్వహస్తాలతో వ్రాయబడ్డ అద్భుతగాధ" అంటారు. చాకలి బట్టలను రాతిపై బాదటం వాటిపై కసికాదు మురికి వదిలించి, శుభ్రం చెయ్యటానికే. దారిద్ర్యం - నష్టాలు - రోగాలు - అపనిందలు, మనిషికి క్రమశిక్షణ యిచ్చి మనసును భగవంతునివైపు మళ్ళిస్తాయి. అట్టి స్థితిలో కూడా శిష్యుడు గురువు ఎడ అపరిమితమైన అచెంచలమైన విశ్వాసం కలిగి ఆయనకు అర్పణం గావించుకోవాలి. మనః పూర్వకంగా సేవించాలిగాని, విముఖత పనికిరాదు - కారణం ఆయన చేసే మేలు మన బుద్ధికి అందదు. గురువు కోపంకూడా అనుగ్రహమే అని గ్రహించిన సాధకులు ధన్యులు. "గురువు శాంతికి, సత్యానికి, జ్ఞానానికి నిలయాలు. ఇనుమును పరుసవేది తాకితే బంగారమైనట్లు వారు తమదివ్యత్వంతో మనలను పూరిస్తారు పాపాలను నాశనం చేసి పావనమూర్తిగా చేస్తారు. గురువే పుణ్యక్షేత్రం. పాపాలను కడిగే అమృత సరస్సు. గురువు మహోన్నత దైవం. దేవుళ్ళకు దేవుడు అంటారు గురు అర్జునదేవ్. గురువు యొక్క వైభవాన్ని అర్థం చేసుకొన్న మానసమే సత్ఫలితాలను పొందుతుంది.

**సాగిరాజు రామకృష్ణంరాజు**
అర్థవరం

ఈ సంచికలో...... సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహ భాషణములు

10-06-2002 హైదరాబాదు ........ 3
08-07-2002 దిండి ........ 10
14-07-2002 గుమ్మలూరు ........ 19

Visit us @ www.srinannagaru.com